# ఐపీఎల్ మ్యాచ్ ల వీక్షణకు ప్రత్యేక స్క్రీన్ లతో ఏర్పాట్లు



**కాకినాడ,మే 31 (వార్తాప్రభ) :** ఐపీఎల్ మ్యాచ్ ల కోసం క్రికెట్ ప్రేక్షకులకు ప్రత్యేక స్క్రీన్లతో ఏర్పాట్లను చేసినట్లు బీసీసీఐ ఆపరేషన్ మేనేజర్ ఆల్విన్ గైక్వాడ్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణ మూర్తిలు తెలిపారు. శనివారం ఈ మ్యాచ్లకు సంబంధించి స్క్రీన్ పై వీక్షించే ప్రేక్షకుల నిమిత్తం కాకినాడలోని కాస్మోపాలిటన్ క్లబ్లో వారు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా గైక్వాడ్, లక్ష్మణమూర్తిలు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ఐపీఎల్ క్వాలిఫై, ఫైనల్ మ్యాచ్ వీక్షణ కోసం కాకినాడలోని ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్లో పెద్ద స్క్రీన్ లతో ఏర్పాటు చేశామన్నారు. జూన్ 1వ తేదీన పంజాబ్, ముంబై జట్ల జరిగే క్వాలిఫై మ్యాచ్ తో పాటు మూడో తేదీన జరిగే ఫైనల్ కోసం ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఐపీఎల్ మ్యాచ్లు ఎంతో ప్రాచుర్యం పొందాయని అందులో భాగంగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కృషితో ఈ స్టేడియంలో ప్రచార వేడుకలను స్క్రీన్లపై ఏర్పాటు చేశామన్నారు. ఎంపీ సానా క్రీడాభివృద్ధి చేస్తున్నారని కాకినాడలో స్టేడియం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని అలాగే ప్రతిభగల యువతకు నైపుణ్యాభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారని లక్షణ మూర్తి తెలిపారు. జూన్ 1, 3వ తేదీన జరిగే మ్యాచులు సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమవుతాయని గైక్వాడ్, లక్ష్మణ మూర్తిలు తెలిపారు. అనంతరం జెర్సీని వారు ప్రారంభించారు.

# పెన్షన్ల పంపిణీ



**తిరువూరు,మే 31 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో జరిగే పెన్షన్ పంపిణీని ఎంపీడీవో రవిబాబు పరిశీలించారు. పెన్షన్స్ ఎలా జరుగుతున్నాయి? ఇబ్బందులు ఉన్నాయా అని పెన్షన్దారులను అడుగుతూ పెన్షన్స్ పంపిణీ విధానాన్ని పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శి రవికాంత్, హార్టికల్చర్ అసిస్టెంట్ శాంత కుమారి పాల్గొన్నారు.

# ముందు వచ్చిన చెవులు కంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడి



**విస్సన్నపేట,మే 31 (వార్తాప్రభ) :** 1998 సంవత్సరంలో వెంపటి జనార్ధన రావుకు 18 అడుగుల వెడల్పు దక్షిణం- ఉత్తరం నడకదారి సమాన హక్కుతో తమ కుటుంబ పెద్దలు అమ్మినట్లు మీడియా సమావేశంలో తెలియజేశారు. తమతోపాటు ఇద్దరు ముస్లిం కుటుంబాలకు కూడా హక్కు ఉన్నదని ఆయన చెప్పారు. పదిమంది నడిచే రహదారిని మూసి వేయడం పట్ల అందరి మంచి కోరి వెంపటి జనార్ధన రావు కుమారుడు వేమన న్యాయపోరాటం చేయడం జరిగిందని చెప్పారు. 1998 సంవత్సరంలో కొనుగోలు చేసిన భూముల అధికారులు న్యాయబద్ధంగా పరిశీలించి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముందు కొనుగోలు చేసిన వ్యక్తుల హక్కులను గుర్తించాలన్నారు.

# సివిల్ సప్లై గోడౌన్ తనిఖీ చేసిన తిరువూరు ఆర్డీవో మాధురి



**విస్సన్నపేట,మే 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సివిల్ సప్లై గోడౌన్ నందు ఉన్న స్టాక్ బియ్యం పంచదార పామాయిల్ తదితరాలను ఆర్డిఓకే మాధురీ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ ప్రకారం ఉన్న నిల్వలను ఆమె పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేషన్ షాపులకు వెళ్లి రేషన్ పొందాలని వృద్ధులకు రేషన్ ఇంటి వద్ద అందించడం జరుగుతుందని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం డీలర్లు రేషన్ నిర్ణీత వేళలో కార్డుదారులకు అందుబాటులో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సివిల్ సప్లై డిటి నాగమణి ఆర్ ఐ సుజాత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి గ్రామ కమిటీలకు గ్రీన్ సిగ్నల్



**విస్సన్నపేట,మే 31 (వార్తాప్రభ) :** గ్రామ గ్రామాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు వేసేందుకు జిల్లాలో పర్యటించడం జరుగుతోందని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ తెలిపారని వైసిపి జిల్లా కార్యదర్శి పల్లెపాం లక్ష్మయ్య మీడియా సమా వేశంలో తెలియజేశారు. జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. సంబంధిత పోస్టర్లను ఆవిష్కరించామన్నారు. తిరువూరు జడ్పిటిసి రామచంద్ర రెడ్డి పలువురు వైసీపీ పెద్దలు పాల్గొన్నారు.

# యోగాతో అన్నదాతకు ఆరోగ్య సిరుల పంట

- యోగా, ధ్యానంతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం
- బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో విజయవంతంగా రైతున్నల థీమ్ యోగా
- రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ





**విజయవాడ,మే 31 (వార్తాప్రభ) :** ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని సొంతం చేసుకొని ఆరోగ్య సిరుల పంటను పొందేందుకు యోగా, ధ్యాన సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఆయుష్శాఖ, ఎన్టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం విజయవాడ బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో నిర్వహించిన రైతన్నల థీమ్ యోగా యోగా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు, జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొని రైతులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి చొరవతో భారతీయ వారసత్వ సంపద అయిన యోగా అనేక దేశాలకు చేరువ అయిందని.. ప్రపంచవ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు 2015, జూన్ 21న జరిగాయని, ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేక వేడుకలు మన రాష్ట్రంలోని విశాఖలో జరగనుండటం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని యోగాను జీవితాంతం ఆచరించాలని సూచించారు. రైతన్నలు తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా మానసిక ఆరోగ్యం పరిపుష్టమవుతుందన్నారు. ధ్యాన సాధన, ప్రాణాయామం వంటి వాటిని ఆచరించాలని డిల్లీరావు సూచించారు.





**11వ రోజు అన్నదాతలతో యోగాంధ్ర విజయవంతం: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ యోగాంధ్ర మాసోత్సవాల్లోని 11వ రోజు కార్యక్రమాన్ని అన్నదాతలతో కలిసి నిర్వహించడం చాలా ఆనందం కలిగించిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. హలమే బలమై స్వేదం చిందించి సేద్యం చేసే అన్నదాతలు దేహ దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతతను చేకూర్చే యోగాకు చేరువకావాలని సూచించారు. యోగాంధ్రలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్లో థీమ్ యోగా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, రైతులు తదితరులు హాజరయ్యారు.

# చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,మే 31 (వార్తాప్రభ) :** చిన్నారులు, మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా నేరాలు నియంత్రణకు చర్యలు చేపట్టాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పోలీసు అధికారులకు సూచించారు.మహళలు,చిన్నారుల రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,జన సేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ధ్యేయంగా పని చేస్తున్నారని, దీనికి పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.ముఖ్యంగా చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని, అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేయాలని,పాఠశాలలు తెరిచిన తరువాత త్వరలో ఎంఇఓ లతో కూడా సమావేశం నిర్వహించి పాఠశాలలు, కాలేజీ విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఎవరైనా నేరాలకు పాల్పడితే జరిగే దుష్పరిణామాలను, చిన్నారులు, అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యకరంగా వ్యవహరిస్తే ఎలా ప్రతి ఘటించాలి, తల్లిదండ్రులకు తెలియజేసి పోలీసు శాఖ దృష్టికి తీసుకొని వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.గంజాయి సేవిస్తూ మహిళలు, చిన్నారులు పట్ల అసభ్యకరంగా వ్యవహరించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.దీనిపై పోలీసులు మాట్లాడుతూ పెట్రోలింగ్ చేయడానికి సరిపడ వాహనాలు లేనందున దాతలు సహకారంతో వాహనాలు సమకూర్చి నిరంతరం పెట్రోలింగ్ చేసే విధంగా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా నేరాలకు పాల్పడాలి అంటే భయపడే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బహిరంగ మద్యం సేవించటం,గంజాయి సేవించే వారు సంచరించే ప్రదేశాల్లో డ్రోన్ లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.కూటమి ప్రభుత్వం పాలనలో మహిళలు, చిన్నారులు నిర్భయంగా ఉండే లా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ సిఐ చైతన్య కృష్ణ,సర్పవరం సిఐ బి .పెద్దిరాజు, ఇంద్రపాలెం, కరప తిమ్మాపురం స్టేషన్ ల ఎస్సై లు, ట్రాఫిక్ ఎస్సై లు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు హెూల్డర్స్ ను అభినందించిన డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి

**కాకినాడ,మే 31 (వార్తాప్రభ) :** శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయం నాట్య కళాకారులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం పొందినట్లు సంస్థ కార్యదర్శి టి. తేజేశ్వరరావు తెలిపారు. కాకినాడ శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయం విద్యార్థులు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించారు. 2023 డిసెంబర్ లో హైదరాబాద్ గచ్చిబౌలి క్రీడా ప్రాంగణంలో భారత ఆర్టు అకాడమీ ఆధ్వర్యంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు కార్యక్రమం నిర్వహించింది. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 4,218 మంది ఒకే వేదికపై కూచిపూడి నృత్యప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో కాకినాడ శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కు చెందిన బి.కావ్య,ఎస్ గంగా ఉమామహేశ్వరి, సిహెచ్.బాల భవిష్య,పి. మహవీరలక్ష్మి ప్రణతి లకు గిన్నిస్ వరల్డ్ రికార్డు వారు బంగారు పతకాలను,ప్రశంసా పత్రాలను పంపించారు. ఈ సందర్భంగా రికార్డు హెూల్డర్స్ గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రాలను ఆదిత్య విశ్వవిద్యాలయ కులపతి,విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ కళను విశ్వవ్యాప్తం చేస్తున్న



చిన్నారులను అభినందించి,వారికి శిక్షణ ఇస్తున్న నాట్య గురువు కళ్యాణి తేజేశ్వరరావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో పవన్ కంప్యూటర్స్ ప్రొప్రైటర్ సిహెచ్. పవన్ కుమార్, శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ సెక్రటరీ టి. తేజేశ్వరరావు, హడాన్స్ టీచర్ కళ్యాణి పాల్గొన్నారు.

# కడపలో పదికి పది అనేది చంద్రబాబు పగటి కల - జమ్మలమడక నాగమణి



**కాకినాడ,మే 31 (వార్తాప్రభ) :** ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచడంలో విఫలమైన చంద్రబాబు కడపలో పదికి పది సీట్లు సాధిస్తామని పగటి కలలు కంటున్నారని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు.కడప జగన్ అడ్డా అని తెలిసికూడా ఆడంబరం కోసం కడపలో మహానాడు నిర్వహించి అది విజయవంతం కాకపోయే సరికి చంద్రబాబు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాక గొప్పలు చెప్పుకుంటున్నారని ఆమె అన్నారు.ఏడాది కాలంగా ప్రకటించిన సూపర్ సిక్స్ ఎప్పుడు అమలు చేస్తారా అనే ప్రజలు ఎదురు చూస్తుంటే అవి అమలు చేయలేదు సరిగదా కొత్త మోసాలతో వింత పోకడలతో, మోసపు మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏం చేశారని చంద్రబాబు ప్రభుత్వానికి పదికి పది ప్రజలు ఇస్తారని రూ.1,61 వేల కోట్లు అప్పులు చేసి మంత్రులు ఎమ్మెల్యేలు జేబులు నింపుకున్నందుకా? మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగితే కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించకపోగా సంఘీభావం కూడా తెలియజేయని మహిళా మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్న ప్రభుత్వం గురించా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో ప్రజలు ఉపాధి లేక కుటుంబ పోషణ భారమైన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా బాగుండకపోయినా ప్రజలకు మంచి చేయాలని సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను రాజీ లేకుండా అమలుచేసి ప్రజలను ఆదుకున్నారని గత ఏడాది కాలంగా కనీసం వాగ్దానం చేసిన ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉందని ఆమె ఎద్దేవా చేశారు. పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచే నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అయితే పేద ప్రజలను ఆరు మోసపూరిత పథకాలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వెన్నుపోటు పొడిచిన నాయకుడు చంద్రబాబు అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కడపలో పదికి పది సాధించేది జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వమే అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కడపలో జరిగింది మహానాడు కాదని మహాద్రోహం అని విమర్శించారు. ప్రభుత్వం చేసిన అరాచకాలను ప్రశ్నించిన వైసీపీ కార్యకర్తల పైన నాయకుల పైన కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఇలా ఎంత మందిని అన్యాయంగా అరెస్టు చేస్తారని కోర్టులు కూడా దీనిని సుమోటోగా తీసుకుని ప్రభుత్వం , పోలీసులు ,అధికారులపై చర్యలు తీసుకునే రోజు త్వరలోనే వస్తుందని ఆమె అన్నారు.

# మైలవరం లో గంజాయి ముఠా అరెస్ట్

- 5 గురు వ్యక్తులు అరెస్ట్.
- 2 కిలోల 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు



**మైలవరం,మే 31 (వార్తాప్రభ) :** గంజాయి రవాణా చేస్తున్న ముఠాను శుక్రవారం అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ సుధాకర్ వెల్లడించారు.5 గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి 2 కిలోల 70 గ్రాముల గంజాయి,ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మైలవరం గ్రామం రాజాపేట కు చెందిన చిండే బాజీ (39), సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామంలోని బోడు కాలనీ కి చెందిన పల్లం మోహన్ సునంద్ (35),మైలవరం గ్రామం రాజాపేట కు చెందిన చిండే నాగేంద్రమ్మ (35), ఏలూరు జిల్లా,నూజివీడు పరిధిలోని పాత పేట కు చెందిన పఠాన్ అస్లం ఖాన్(27), నూజివీడు పరిధిలోని ఎం ఆర్ అప్పారావు కాలనీ కి చెందిన సయ్యద్ యాసిన్(24)లు గంజాయి అమ్ముతూ పట్టుబడ్డారని ఎస్ తెలిపారు.గంజాయికి బానిస లుగా మారి తమ జీవితాలను పాడు చేసుకోవద్దని మైలవరం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# ఏ.ఎస్.డి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు నాక్ బిం గ్రేడ్ గుర్తింపు



**కాకినాడ,మే 31 (వార్తాప్రభ) :** కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కు మే 19, 20 తేదీలలో ఆన్లైన్ విధానంలో నాక్ పీర్ టీం విజిట్ జరిగినది. 4వ సైకిల్లో జరిగిన ఈ విసిట్ లో 2.72 స్కోరుతో కళాశాల విజయవంతంగా బిం గ్రేడ్ను సాధించింది. ఇది 3వ సైకిల్లో సాధించిన బి గ్రేడ్ -2.37 స్కోరు కంటే అధికం. ఈ గ్రేడ్ నాణ్యమైన విద్యను అందించడంలో కళాశాల నిబద్ధతకు నిరంతర అభివృద్ధి పట్ల కళాశాల అంకితభావానికి నిదర్శనం.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ వి. అనంత లక్ష్మి ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ ఎం.వసంత లక్ష్మిని, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది ని, పూర్వ విద్యార్థులను, విద్యార్థులను అభినందించారు.

# గద్వాల సోమన్న "కోయిల రాగాలు" పుస్తకావిష్కరణ





**షోలాపూర్/కర్నూలు,మే 31 (వార్తాప్రభ) :** పెద్దకడబూర్ మండల పరిధిలోని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంబదహాళ్ లో గణితోపాధ్యాయుడుగా పని చేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త ,బాలబంధు డా.గద్వాల సోమన్న 71వ పుస్తకం"కోయిల రాగాలు"తో పాటు దేవనపల్లి ఓగన్న పుస్తకం"ఇష్టపదుల ప్రజ్ఞాన ప్రసూనాలు" పుస్తకాల ఆవిష్కరణ ప్రెసిడెంట్ దయానంద్ మామిడ్యాల్,ముఖ్య అతిథి మల్లికార్జున కమటమ్,మరియు విశేష అతిథి తిప్పన్న గనేరి గారల చేతుల మీద సార్వజనిక్ తెలుగు భాషాభివృద్ధి గ్రంథాలయం,షోలాపూర్, మహారాష్ట్రలో ఘనంగా జరిగింది.అక్కడ తెలుగు భాషాభిమానుల ఆధ్వర్యంలో కవి గద్వాల సోమన్న పుస్తకావిష్కరణ జరగడం గమనార్హం.అనంతరం సోమన్న మరో పుస్తకం"పూల సజ్జ" ను ఓగన్న,శోభాదేవి దంపతులకు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ సమన్వయ కర్త రేణుకా బుధారము, కమిటీ సభ్యులు గోవర్ధన్ కమటమ్, ప్రభాకర్ భీమనాథ్,సత్యనారాయణ పరిమెల్ల,దేవనపల్లి రవికుమార్, ప్రసూన, దేవనపల్లి శివకుమార్, శృతిక,అడ్వకేట్ హేమంత్ కుమార్ సాక మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.కృతికర్త గద్వాల సోమన్నను సాహితీమిత్రులు,ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు. అభినందించారు.



ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమింపబడిన పెద్దిబోయిన శివ ప్రసాద్ యాదవ్ జూన్ 2వ తేదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఈరోజు విజయవాడ, కస్తూరీభాయి పేటలోని ముత్యాలమ్మ దేవాలయం నకు విచ్చేసిన సందర్భంగా ప్రత్యేక పూజ చేసి తీర్థప్రసాదాలు అందచేసిన ఆలయ అర్చకులు నేతి నాగ కుమార్, దేవాలయ కమిటీ కన్వీనర్ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు కసరబోయిన వినయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా యాదవ యువ నాయకులు కాట్రు బాలు యాదవ్ పాల్గొన్నారు

**-విజయవాడ,మే 31 (వార్తాప్రభ) :**

## తెలంగాణ రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన కూకట్ పల్లి జర్నలిస్టులు.



**కూకట్ పల్లి, మే31(వార్తాప్రభ):** తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని జలవిహార్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూకట్ పల్లి జోన్ నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్ ల ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తరమ్మ ఆలయం నుంచి బస్సులో జలవిహార్ కుచేరుకున్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో గత 25 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను నెరవేర్చడానికి సబ్బండ వర్గాలను, సకల జనులను,రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంకే దక్కుతుందని ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్,ఆర్కె దయాసాగర్ పేర్కొన్నారు. అక్షరాలను ఆయుదంగా మలిచి నాటి నుంచి తెలంగాణ కోసం పరితపించిన తెలంగాణ కలం యోధుడు అల్లం నారాయణ నేతృత్వంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ మనుగడ సాగించినంత కాలం తెలంగాణ మలిదశ ఉద్యమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం చేసిన తెలంగాణ అక్షర కలం కవాతు,అక్షర పోరు సువర్ణ అక్షరాలతో లిఖించబడి ఉంటుందని అన్నారు.ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులపై ఒత్తిడి పెంచి పరిష్కరించేందుకు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నాటి ఉద్యమ తరహాలో పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదా మహేష్, భాస్కర్ చారి,కైలాష్,తెల్ల హరికృష్ణ,మహేందర్ నాయక్, రహిమాన్,హరికుమార్,బలరాం, రాజు యాదవ్,షబ్బీర్,నరేష్ సిటీ టైమ్స్,నాగమణి,ప్రవీణ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రావణ్,నాగరాజు,ఆర్కే పటేల్, మనోహర్,తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి దేవాలయానికి రు. లక్ష విరాళం అందజేసిన దొంతుల నరేష్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 31(వార్తాప్రభ)** సుజాతనగర్, సుజాతనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న అంకమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి దొంతుల చిన్ననాగయ్య కుమారుడు దొంతుల నరేష్ కుమార్ లక్ష రూపాయలను ఆలయ అర్చకులు చెప్పకట్ల జనార్ధన్ శర్మ దేవాలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఆ దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాలయ చుట్టుప్రక్కల ఇనుప డ్రిల్స్ తయారు చేయిస్తామని ఆలయ అభివృద్ధికి భక్తులకు సౌకర్యాలు అందే విధంగా చూస్తామని పూజారి జనార్ధన శర్మ తెలిపారు. దొంతుల నరేష్ కుమార్ ఆలయనికి విరాళం ప్రకటించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## ఇసుక సూరుల ఇష్టారాజ్యం

- ఎదెచ్చగా తొర్రూర్ పట్టణ కేంద్రానికి అక్రమ ఇసుక రవాణా
- మొద్దు నిద్రలో రెవెన్యూ అధికారులు
- డివిజన్ కేంద్రంలో రెవెన్యూ అధికారులు ఉన్నట్టా లేనట్లా?
- ఈ దందాల వెనుక అధికారుల హస్తమే కారణమా?
- అక్రమ ఇసుక దందాలకు అడ్డుకట్టపడేది ఎన్నడు?
- రెవిన్యూ అధికారుల తీరిపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ స్థానికులు



**తొర్రూర్ మే 31(వార్తా ప్రభ)** తొర్రూర్ డివిజన్ కేంద్రానికి పట్టా పగలే ఆకేరు వాగు నుండి, అక్రమంగా ఇసుక రవాణా, జరుగుతున్న, రెవెన్యూ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదని, స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పిడికెడు ఇసుక కూడా, తీయవద్దని, కఠినమైన ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, రెవెన్యూ అధికారులు మాత్రం, నిబంధనలకు, నీళ్లు పోస్తూ, కాసుల కోసం కక్కృతి పడుతున్నారని విశ్వసనీయ సమాచారం. ఇసుక అక్రమ రవాణా చేసే ఇసుక సూరులు మాత్రం అంతా మా ఇష్టం అన్న తీరుగా, నెంబర్ ప్లేట్ లేని టాక్టర్లతో, యదేచ్చగా, పట్టణ కేంద్రానికి ఇసుక రవాణా చేస్తూ ఒక ట్రాక్టర్ ట్రిపుకు 6 నుంచి 8 వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. ఇది రెవెన్యూ డివిజన్ కేంద్రం అయినా కూడా, ఇసుక రవాణా ఇష్టారాజ్యంగా కొనసాగడం విశేష. అక్రమ ఇసుక రవాణా పై అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ, తెలిసి తెలవనట్టు చూసి చూడనట్టు అధికారుల తీరు కనిపించడం, ఏంటని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా దందాకు, తొర్రూర్ డివిజన్ కేంద్రం అడ్డాగా మారిందా, లేక అధికారులే, ఈ దందాలకు కొమ్ముకాస్తున్నార, అని స్థానిక ప్రజలు బావాటంగా చర్చించుకుంటున్నారు. రెవిన్యూ పరిధిలో అనేక రకాల అక్రమ దందాలు కొనసాగించిన అధికారులు మాత్రం, కంచే చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా, పనిచేయడం, హాస్యస్పదంగా మారింది. దీనికి కారణం అధికారుల చేతివాటాల మూలంగా, హకేరువాగు లో ఇసుక తోడేయడం జరుగుతుందని స్థానికులు భావిస్తున్నారు. దీని మూలంగా భూగర్భ జలాలు అడుగంటి పోతాయని, వాగు చుట్టుపక్కల ఉన్న రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తొర్రూర్ రెవిన్యూ డివిజన్ అధికారుల తీరుపై విచారణ చేపట్టి, అక్రమ ఇసుక రవాణా చేసే అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకొని స్థానిక రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

## పొగాకు ఉత్పత్తులు సేవించడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా సం.కు 80 లక్షల మరణాలు.

**అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ సి.హెచ్.వై. శ్రీనివాసరావు**



**శేరిలింగంపల్లి,మే 31 (వార్తాప్రభ):**పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు జరిగే అనర్థాలను తెలియజేసే గోడ పత్రిక (స్టిక్కర్) ను ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.హెచ్.వై శ్రీనివాస కుమార్ (ఏసీపీ మియాపూర్) గోడ పత్రికను ఆవిష్కరించి తదనంతరం మాట్లాడుతూ 31మే 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించుచున్నారు.ఈ సంవత్సరపు నినాదం 'అప్పీలును బహిర్గతం చేయడం పొగాకు పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు,మరియు పొగాకు ఉత్పత్తుల వలన ప్రజలకు,ప్రజారోగ్యానికి,సమాజానికి,పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన పెంచడమే అని అన్నారు.పొగాకు,మరియు పొగాకు ఉత్పత్తులను సేవించడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 80 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని డబ్ల్యూ హెచ్ ఓ నివేదికలు తెలియజేస్తున్నాయి అని అన్నారు.ముఖ్యంగా యువత ధూమపానానికి బాగా ఆకర్షితులవుతున్నారు.పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల, గుండె జబ్బులు,ఊపిరితిత్తుల క్యాన్సర్,ఉదరకోశ క్యాన్సర్ తో పాటు క్షయ,దంత క్షయం, అల్సరు,గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి అని అన్నారు.పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వలన రక్తపోటు,పక్షపాతము,జ్ఞాపకశక్తి కోల్పోవడం,జీర్ణ సమస్యల వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు తమ నివేదికల ద్వారా హెచ్చరిస్తున్నారు అని అన్నారు.భారతదేశంలో స్మోకింగ్ కారణంగా యేట 13.5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి.పొగాకు, పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, సిగారు,గుట్కా,పాన్ పరాగ్, హుక్కా,బీడీ,నశ్యము,మొదలైన వాటిని అనేక రూపాలలో వినియోగిస్తున్నారు.నములటం,పీల్చటం లాంటి మొదలైన పద్ధతులలో వీటిని ఉపయోగించే వారితో పాటు వారి ప్రక్కన ఉండి పొగ పీల్చే వారు కూడ పైన ఉదహరించిన రోగాలబారిని పడతారని వైద్యులు చెబుతున్నారు.దీనినే సెకండ్ హ్యాండు స్మోకింగ్ అంటారు.ఈ సెకండ్ హ్యాండు స్మోకింగ్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంది.ఒక సిగరెట్ కనుక త్రాగితే మనిషియొక్క జీవితకాలంలో 20 నిమిషాల ఆయుష్షు తగ్గినట్టే. ఈ పొగాకు,పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఆరోగ్యం క్షీణించడం,ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చివరకు ప్రాణనష్టము కూడా జరుగుతుంది.ఆరోగ్యమే మహా భాగ్యము కావున ఈ పొగాకు,పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది.పొగాకు ఉత్పత్తుల వినియోగం మరియు ఎగుమతులలో చైనా మరియు ఇండియా ప్రథమ,ద్వితీయ స్థానాలలో ఉంటే బ్రెజిల్,జింబాబ్వే ఆ తరువాత స్థానాలలో ఉన్నాయి.భారతదేశంలో గుజరాత్,ఆంధ్రప్రదేశ్,ఉత్తర ప్రదేశ్,కర్నాటకలలో పొగాకును ఎక్కువగా పండిస్తున్నారు.ప్రతి ఒక్కరూ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి యోగా,ధ్యానం మొదలైన మంచి అలవాట్లతో పాటు పౌష్టికాహారం తీసుకుని మంచి జీవనంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని అన్నారు. పొగాకు సేవించే వారు వాటిని మానాలంటే పొగ త్రాగాలనిపించినప్పుడు ఆరోగ్యకరమైన చిరు తిండ్లను తినడం ద్వారా,నారింజ,బత్తాయి,ద్రాక్ష మొదలైన పండ్లు తినడం లేదా రసాలను త్రాగడం,చ్యూయింగ్ గమ్ నమలడం,చ్యాక్లెట్లను తినడం ద్వారా,పుదీనా ఆకులు నమలడం,లేదా పుదీనా నీరు త్రాగడం ద్వారా,పచ్చి కూరగాయలు తినడం ద్వారా,మంచినీరు ఎక్కువగా త్రాగడం ద్వారా,దాల్చిన చక్క, లవంగాలు,యాలకులు నమలడం ద్వారా,గోరువెచ్చని పాలు త్రాగడం ద్వారా,నిమ్మకాయ నీరు త్రాగడం ద్వారా ఆ అలవాట్లను మానవచ్చు అని తెలిపారు.దీనికి సంకల్ప బలం ఉంటే ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చు అని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ మరియు సభ్యులు జనార్ధన్,పాలం శ్రీను,అమ్మయ్య చౌదరి,శివరామకృష్ణ, వాణిసాంబశివరావు ,ప్రేమసింగ్,జిల్ మల్లేష్ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 31(వార్తాప్రభ)** కొత్తగూడెం, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, స్పెషల్ పి. పి. వి. నాగిరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో కీలక పాత్ర వహించిన టీ.జె.ఎఫ్.

- జల విహార్ లో జరుగుతున్న 25 టీజేఎఫ్ వసంతాల ఉత్సవానికి భారీగా తరలి వెళ్ళిన జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి,మే 31 (వార్తాప్రభ):**హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్,ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు.అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు.జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్,అశోక్ యాదవ్,టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు,జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే ధనయ్య



**కంకిపాడు మే 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు, వివిధ గ్రామాలలో కూటమి నాయకులు ఒకరోజు ముందే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పునాదిపాడు, ఉప్పలూరు గ్రామాలలో కంకిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నే అన్నయ్య, టిడిపి మండల అధ్యక్షులు సూదిమెల్ల రవీంద్ర వృద్ధులకు, వికలాంగులకు ఉదయాన్నే పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది, టిడిపి, జనసేన,బిజెపి నాయకులు శనివారం ఉదయం నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరనేని కరుణ, మద్దాలి సాయిబాబు ముసుబోయిన బాబు, ముసుబోయిన నాగరాజు, కిషోర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## 1 నుండి రేషన్ దుకాణాల వద్దే నిత్యవసర సరుకులు...

**బంటుమిల్లి తహసీల్దార్ కాగిత పూర్ణ చంద్రరావు....**



**కృత్తివెన్ను మే 31(వార్తాప్రభ)** ఇంటి వద్ద రేషన్ పంపిణీ చేసే (ఎం డి యు) వాహనాలను ప్రభుత్వం రద్దు చేసిన కారణంగా జూన్ మొదటి తారీకు నుంచి పాత పద్ధతిలో రేషన్ దుకాణాల వద్ద నిత్యవసర సరుకులు తీసుకోవాల్సిందిగా బంటుమిల్లి తహసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. సరుకులను రేషన్ షాపు నందు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. రేషన్ దుకాణానికి రాలేని 65 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులకు, మరియు శారీరక వికలాంగులకు ప్రతినెల మొదటి తారీకు నుంచి 5వ తారీఖు వరకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సంబంధిత కార్డుదారు ఇంటి వద్దకు వచ్చి రేషన్ దుకాణదారుడే పంపిణీ చేస్తారని అన్నారు. కావున అందరూ జూన్ మొదటి తారీకు నుంచి రేషన్ దుకాణాలకు వెళ్లి నిత్యవసర వస్తువులు తీసుకొనగలరని బంటుమిల్లి తహసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు తెలియజేశారు.

# హైదరాబాద్


## పలు అభివృద్ధి పనుల కొరకు విధులు మంజూరు చేయండి

**-జోనల్ కమిషనర్ కు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వినతి.**



**శేరిలింగంపల్లి,మే 31 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా,నేతాజీ నగర్,రాయదుర్గం,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి,ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని,స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది.దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అలరించిన భరత నాట్య ప్రదర్శనలు



**శేరిలింగంపల్లి,మే 31 (వార్తాప్రభ):**మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఓంకార పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ చెన్నై గురువు శ్రీ నాట్యరత్నం ప్రతీష్ శివానందం మరియు గురువు షీబా ప్రతీష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.పుష్పాంజలి,పదం, కాలభైరవం, కీర్తనం,తాండవం, హరి స్తోత్రం,శంభో మహాదేవ, రామాష్టకం, నర్సింహా కౌతం, రాగమాలిక జతిస్వరం థెయ్యమ్, అయ్యప్పన్ మొదలైన అంశాలను కళాకారులూ మోనిష,సాధనశ్రీ,జోషిక,జీవన, కార్తీక,పూర్విత,నేత్ర,శుభశ్రీ, మేఘ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేయటం హర్షణీయం



**కంకిపాడు మే 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)**రేషన్ షాపులు ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో శనివారం విలేకరులతో మాట్లాడుతూఇంటి ముంగిటకే రేషన్ సరుకులు అని ఆర్భాటంగా ప్రకటించిన గత ప్రభుత్వం ఆచరణలో మాత్రం ఘోరంగా వైఫల్యం చెందిందని, వేల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి కొనుగోలు చేసిన రేషన్ పంపిణీ వాహనాలు ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ చేయడానికి కాక పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని నల్ల బజారుకు తరలించడానికే ఎక్కువగా ఉపయోగపడ్డాయి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ పంపిణీ వాహనాలపై వందలాదిగా నమోదైన కేసులే ఇందుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాగా, ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. కార్పోరేషన్ల ద్వారా వాహనాలు పొందిన వారిలో 10% కట్టిన వారికి వాహనాన్ని ఉచితంగానే అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. వయోవృద్ధులు, దివ్యాంగులకు ప్రతీ నెల 5వ తేదీ లోపుగానే, ఇంటివద్దనే రేషన్ అందించడం, గతానికి భిన్నంగా, ఆదివారాలు, ఇతర శలవు రోజులతో సహా రేషన్ షాపులను 15 వ తారీఖు వరకు తెరిచి ఉంచి, సామాన్య ప్రజలకు సరుకులు పంపిణీ చేయడం, రేషన్ షాపుల ద్వారా ఇతర నిత్యావసరాలు కూడా అందుబాటులో ఉంచడం వంటి సరికొత్త నిర్ణయాలను కూటమి ప్రభుత్వం తీసుకోవడం వలన సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# ఎడిటోరియల్

## పవన్ లెక్కలు పక్కాగా !

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయంగా బాగా అవగాహన ఉన్న వారే. ఆయనకు రాజకీయం తెలియదు అనుకున్న వారికి 2024 ఎన్నికల ఫలితాలు దిమ్మదిరిగేలా చేశాయి. స్వీయ లోపంబులు ఎరుగుట పెద్ద విద్య అని మహా నటుడు అక్కినేని నాగేశ్వరరావు తన కవితలుగా ఏనాడో రాసుకున్నారు. అందులో సారాంశం అందరికీ వరిస్తుంది.అలా జనసేనానికి తన బలం బలగం అన్నీ పూర్తి అవగాహనతో ఉన్నాయని అంటారు. అందుకే ఆయన ఒంటరిగా పోటీ చేసి వీర మరణం పొందలేనని కూడా పదే పదే చెప్పారు. టీడీపీ బీజేపీ రెండింటితో విడివిడిగా పొత్తులు పెట్టుకుని 2024 ఎన్నికల ముందు ఆ రెండు పార్టీలను కలిపిన ఘనత పవన్ దే అంటే అతిశయోక్తి లేదు.అలా కూటమి పొత్తు వల్ల కలసి ఉండడం వల్ల అధిక రాజకీయ లాభాన్ని పవన్ కళ్యాణ్ పొందారు. మరి ఆయన 2029 ఎన్నికలలో వ్యూహం ఎలా వేస్తారు అంటే కచ్చితంగా పొత్తుతోనే లాభం అన్న దానిని అనుసరించి ఆ విధంగానే అని అంటున్నారు. ఆయన టీడీపీ అధినేత చంద్రబాబుని ఆరాధిస్తూ అభిమానిస్తున్నారు. అలాగే కేంద్రంలో నరేంద్ర మోడీని కూడా ఎక్కువగా అభిమానిస్తున్నారు. దాంతో కూటమితోనే పొత్తులు కడతారు అన్నది రూఢీ అయిపోయిన విషయమే.ఏపీలో వైసీపీ బలంగా ఉన్నంతవరకూ ఆ పార్టీ ప్రత్యర్ధిగా నిలిచి ఉన్నంతవరకూ కూటమి చెక్కుచెదరదు అన్నది రాజకీయపరమైన విశ్లేషణ. 2024లో వైసీపీ ఓటమి పాలు అయినా 40 శాతం ఓటు షేర్ దక్కించుకుంది. దాంతో వైసీపీకి 2029 ఎన్నికల మీద ఆశలు ఉన్నాయి. సో ఆ ఎన్నికల్లో కూడా వైసీపీని ఓడిచినపుడే గెలుపు సంపూర్ణం అయినట్లు అని అంటున్నారు.అందుకే జనసేన కూటమి బంధానికి మిత్ర ధర్మానికి కట్టుబడి పనిచేస్తోంది అంటున్నారు. ఇదిలా ఉంటే వచ్చే ఎన్నికల్లో జనసేన కచ్చితంగా రెట్టింపు సీట్లకు పోటీ చేస్తుందని అంటున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. అయిదేళ్ళ పాటు అధికారంలో ఉండడంతో జనసేన బలం పెంచుకోవడం, మరింతగా పార్టీని విస్తరించడం ద్వారా సీట్లను కోరే అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు. అదే విధంగా ఏపీలో 175 సీట్లు 225 దాకా పెరుగుతాయని అంటున్నారు. దాంతో జనసేన సీట్లు ఎక్కువ కోరుతుందని అంటున్నారు.ఇక చూస్తే 2024లో జనసేన 21 సీట్లు తీసుకున్న జనసేన 2029లో 50 అసెంబ్లీ సీట్లు 5 ఎంపీ సీట్లు కోరుతుందని ప్రచారం సాగుతోంది. దాని కోసం కచ్చితంగా జనసేనకు బలం ఉన్న అసెంబ్లీ సీట్లను కనీసంగా అరవై దాకా గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పార్టీ కార్యకలాపాలను పెంచుకోవాలని అధినాయకత్వం ఆలోచిస్తోంది అని అంటున్నారు. అక్కడ చురుకుగా ఉన్న నాయకత్వాన్ని గుర్తించి వారికి పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా ప్రోత్సాహం ఇవ్వాలని కూడా ఆలోచిస్తున్నారు.అంతే కాదు రానున్న నాలుగేళ్ల పాటు ఇలా గుర్తించిన అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాలలో జనసేన అధినాయకత్వం తరచూ పర్యటనలు చేస్తూ పార్టీని గ్రాస్ రూట్ లెవెల్ కి తీసుకుని పోవాలని చూస్తోంది అని అంటున్నారు. అంటే మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల మీద ఫోకస్ పెట్టడం కంటే అందులో మూడవ వంతు మీద ఫుల్ ఫోకస్ పెట్టి అక్కడ పార్టీని అభివృద్ధి చేసుకుంటే వచ్చే ఎన్నికల నాటికి బలీయంగా పార్టీ తయారు అవుతుందని భావిస్తున్నారు.ఇక మున్సిపాలిటీలు మండలాలలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను ఒక అవకాశంగా మార్చుకోవాలని చూస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఔత్సాహికులు యువతకు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు సామాజిక సమీకరణలను అమలు చేయడం ద్వారా జనసేనను పటిష్టం చేయాలని నిర్ణయించారు. మొత్తానికి చూస్తే వచ్చే ఎన్నికల్లో జనసేన 50 అసెంబ్లీ 5 ఎంపీ సీట్లలో పోటీ చేసేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రచిస్తున్నారని అంటున్నారు. చూడాలి మరి జనసేన యాక్షన్ ప్లాన్ ఎలా ఉండబోతోందో.

## కౌలు కార్డులుపై గ్రామంలో అవగాహన కార్యక్రమం



**జగ్గయ్యపేట మే 31 (వార్తప్రభ )** మండలంఅనుమంచిపల్లి గ్రామంలో కౌలు కార్డుల పైన అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. మండలం లోని అన్ని గ్రామాలలో మే 30వ తారీకు నుండి జూన్ 12వ తారీకు వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని. కావున కౌలురైతులు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్ తీసుకొని తమ గ్రామంలోని వి ఆర్ ఓ ని సంప్రదించి, కౌలు కార్డు పొందవసిందిగా తెలియచేయడం జరిగింది.కౌలు కార్డు తీసుకోవడం వలన రైతులకు ప్రభుత్వం నుండి అంద వలసిన అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట నష్టపరిహారం, పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు వంటి పధకాలుకు కౌలు రైతులు కూడా అర్హత పొందవచ్చని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఏ ఓ వరలక్ష్మి, ఏ ఏవో ఏవో శ్రీకాంత్, వి ఆర్ ఓ వెంకటరత్నం మరియు రైతులు పాల్గొన్నారు.

## మేలుచేయు మేఘమాల



అందమైన మేఘమాల
తావులీను పూలమాల
బహు ముద్దగా కదులుతూ
అలరించును హృదయాలు
మేఘమాల చాటులో
దాగుడుమూతలాడునుజి
చందమామ,తారకలు
దాని వెంట నడుచును
క్రమ్ముకొన్న మేఘమాల

పుడమిపైన వర్షించును
వర్షాలు కురిస్తేనే
అన్నదాత హర్షించును
గగనాన కదిలిపోయే
మేఘాలే కీలకము
మున్ముందుకు సాగుతూ
పంచును నేత్రానందము

**గద్వాల సోమన్న,**
సెల్:9866414580

# సంగం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో....మంత్రి ఆనం





**సంగం మే 31(వార్తాప్రభ)**మండలంలోని వీర్లగుడిపాడు గ్రామంలో అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామస్తులువీర్లగుడిపాడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందిస్తున్నాం పేదల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. సచివాలయన సిబ్బంది అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు అందరూ కలిసి లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నారు.ఇప్పటికే జిల్లాలో 80 శాతం మేర పింఛన్లు పంపిణీ పూర్తికావొచ్చిందని భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోట్లాది రూపాయలతో సామాజిక పింఛన్లు టంఛన్ గా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే వృద్ధులకు 4వేలు వికలాంగు లకు 6 వేలు కిడ్నీ ఇతర వ్యాధిగ్రస్తులకు 10వేలు మంచానికే పరిమితమైన వారికి రూ 15 వేలు అత్యధిక మొత్తంలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు అందించి ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారని అన్నారు. జూన్ 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నూతన పింఛన్లను మంజూరు చేస్తున్నాం రాష్ట్రం లో 74,600 మందికి నెల్లూరు జిల్లాలో 3492 ఆత్మకూరు నియోజకవర్గంలో 480 మందికి నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లకు ఒక్క సంవత్సరానికి 33600 కోట్లు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం పరిపాలన దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు తాళ్లూరి గిరి నాయడు మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు - ముప్పిడి నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం మే 31(వార్తాప్రభ)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం, పేదల బతుకుల్లో మార్పు తీసుకొస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ఈ సంక్షేమ పాలనకు గ్రామగ్రామాన విశేష స్పందన వస్తోంది అని ముప్పిడి నాగేశ్వరరెడ్డి అన్నారు.ఈ పథకం కింద ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ జరుగుతోంది అని రెడ్డిగూడెం మండలంలో జరిగిన పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:పేదలు, వృద్ధులు, దివ్యాంగుల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే లక్ష్యంతోనే చంద్రబాబు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రతి నెల 1వ తేదీకి సమయానికి అందే ఈ పింఛన్ దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా నిలుస్తోంది. ఇది సామాన్యుల మనోస్థితిలో భద్రతను కలిగించే శ్రేష్ఠమైన నిర్ణయం," అని చెప్పారు.ఈ ప్రభుత్వం మాట ఇచ్చింది, మాట నిలబెట్టుకుంది. మేము అధికారంలోకి వచ్చి నెల రోజుల్లోనే పింఛన్ అందించగలిగాం. ఇది మాటపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.వృద్ధులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇలా ప్రతి వర్గానికి చంద్రబాబు ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పింఛన్ అందుకుంటున్న పెద్దవాళ్లు ఆనందంతో నిండిన చూపులతో "ఇది నిజమైన ప్రజల ప్రభుత్వం" అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాట్ల చందా, ఉయ్యూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరింత కృషి చేయాలి



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని ఏపీ వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. దివ్యాంగులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే వారు న్యాయపరమైన హక్కులను పొందవలసి ఉందన్నారు.శనివారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దివ్యాంగుల పెన్షన్ రూ 3000 నుండి రూ 6000 కు పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ 5000 నుండి రూ 15000 వేలు కిడ్నీ, తల సేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ 10 వేలు పెన్షన్ అందజేయటం హర్షనీయమన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విధంగా రాజకీయంగా ఎదగడానికి స్థానిక సంస్థల ఎన్నికలలో 5% శాతం రిజర్వేషన్లను దివ్యాంగులకు కేటాయించాలన్నారు. దివ్యాంగులు అత్యాచారానికి గురికాకుండా చట్టాల్లో మార్పులు చేసి నిందితులకు కఠినమైన శిక్షలు పడేలా చూడాలన్నారు. అంతేకాకుండా అత్యాచార బాధితులకు రూ 5 లక్షల ఎక్స్ గ్రేషియా దురదృష్టవశాత్తు మరణిస్తే రూ 10 లక్షలను అందించాలన్నారు.మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలో దివ్యాంగులకు ప్రత్యేక కాలనీలను ఏర్పాటు చేసి సొంత ఇళ్ళను కల్పించారని అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు ప్రత్యేకంగా కాలనీలు నిర్మించి ఇవ్వాలని కోరారు. సొంత ఇళ్లు ఉన్న దివ్యాంగులకు విద్యుత్ ,డ్రైనేజీలు, కుళాయిలు, ఇంటి పన్నుల విషయంలో 50 శాతం రాయితీ కల్పించాలన్నారు.దివ్యాంగులకు మరింత మెరుగైన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగు పరిచి బ్యాక్ లాగ్ పోస్టులు సులభతరం చేయాలన్నారు. దివ్యాంగ దంపతులలో వైకల్యం కలిగిన వారి పేరున మాత్రమే ఇంటి పట్టా ఇవ్వాలని ఇద్దరు దివ్యంగులైతే జాయింట్ గా రిజిస్ట్రేషన్ చేయాలని కోరారు.18 ఏళ్ళు నిండి తల్లిదండ్రులు లేని ఒంటరి దివ్యాంగులకు రేషన్ కార్డులను సులభతరం చేసి మంజూరు చేయాలని తెలిపారు.దివ్యాంగులకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారిని సన్మానించుకొనే అవకాశం కల్పించాలని ఏపీ వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు కోరుతున్నారు.కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి నూర్ అహ్మద్, మహిళా కార్యదర్శి ఎస్ ఉమా మహేశ్వరి , మహిళా కార్యదర్శి నాగలక్ష్మి, బోయి ఎల్లారావు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు

- సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.
- ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.
- పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు....
- అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.









**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం (31 తేదిన ) పదవీ విరమణ చేసిన 8 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించారు. పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. పదవీవిరమణ పొందిన వారిలోసి.హెచ్.శ్రీనివాస రావుసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు సి.ఎస్.బి, బి.ఈ.వేంకటేశ్వర రావు సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసుజగ్గయ్యపేట, ఎస్.సత్యనారాయణ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ సి.ఏ.ఆర్, కె.వి.ఎల్.నారాయణ అసిస్టెంట్సబ్ఇన్స్పెక్టర్ పటమట పి.ఎస్,సయ్యద్ రియాజుద్దీన్ అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ రెండవ ట్రాఫిక్ పి.ఎస్, సి.హెచ్. వేంకటేశ్వర రావు అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ తిరువూరు, బక్కా శ్రీనివాస రావుహెూంగార్డు సౌత్.ఏ.సి.పి. ఆఫీసు,శ్రీమతి కొల్లూరి నాగేశ్వరి హెూంగార్డువన్ టౌన్ పోలీస్ స్టేషన్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి. సరిత, ఎ. ఓ. శ్రీమతి సునీత , ఎ. ఆర్. ఎ.సి.పి. డి. ప్రసాదరావు , వెల్ఫేర్ ఆర్.ఐ శ్రీ శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో లోనే ఇక రేషన్ పంపిణీ



**సంగం మే 31 (వార్తాప్రభ)**రేషన్ షాపుల్లో జూన్ 1తేది నుంచి సరకులు పంపిణీ చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారని సంగం మండల జనసేన నాయకులు మావిళ్ల ఆనంద్ రావు అన్నారు.ఒకప్పుడు ఈ షాపుల నుంచే లబ్ధిదారులకు రాయితీ సరకులు పంపిణీ చేసేవారు.గత వైకాపా అధికారం చేపట్టిన తర్వాత ఎండియూ వాహనాల ద్వారా ఇంటింటికి సరకులు పంపిణీ చేస్తామని ప్రకటించి కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అయితే ఇంటింటికీ పంపిణీ చేయకుండా వీధి చివ రన వాహనాన్ని వుంచి సరకులు అందించేవారు.దీంతో లబ్దిదారులు నడిరోడ్డుపై గంటల తరబడి నిలబడి సరకులు తీసుకోవాల్సిన పరిస్థితి.వాహనం వచ్చిన రోజు సరకులు తీసుకోకపోతే ఇక లేనట్లే అంతే కాకుండా రాయితీ బియ్యం ప్రక్కదారి పట్టేది.ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఎండియూ వ్యవస్థను రద్దుచేసి రేషన్ దుకాణాల ద్వారా సరకులను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టనుంది.పేదలకుఅందిస్తున్న నిత్యావసర సరకులు ప్రక్కదారి పట్ట కుండా ఎంత నిఘా వుంచినా ప్రక్కదారి పడుతూనే వున్నాయి.దీనితో పౌర సరఫరాల శాఖ కొత్త యాప్ ని అందుబాటులోకి తీసుకొచ్చింది.దీంట్లో రేషన్ షాపు నెంబరు డీలరు పేరు ప్రాంతం తది తర వివరాలన్నీ నమోదు చేస్తారు.జిల్లా కలెక్టర్ నుంచి మండల తహశీల్దారు వరకు దీనిని చూసే వీలుంటుంది.రేషన్ షాపుల నుంచి సరకుల పంపిణీ పునఃప్రారంభం కానుండడంతో ఈ-పాస్ యం త్రాలు తూకం వేసే కాటాలు సరిగా వున్నాయా లేదా అని పరిశీలించి లబ్దిదారులకు కనీస సదుపాయాలు కల్పించేందుకు డీలర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్డుదారులకు రేషన్ షాపుల వివరాలు తెలిసేలా బ్యానర్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనీ అన్నారు.దివ్యాంగులు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు వారి ఇళ్లవద్దకు వెళ్లి డీలర్లు సరకులు అందించనున్నారు అని అన్నారు.

## నగరంలోని కర్మల భవనాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి


### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర హెచ్ఎం ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలోని కర్మల భవనాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశించారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అయోధ్య నగర్, సత్యనారాయణ పురం, జిఎస్ రాజు రోడ్ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జి.ఎస్ రాజు రోడ్ లో గల పాత కర్మల భవనంను కూల్చేసిన తరుణంలో నూతన కర్మల భవనం నిర్మించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని కర్మల భవనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకొచ్చేలా మరమతులు అన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎస్టేట్ విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో విఎంసి ఆస్తులన్నీ పరిశీలించి ఎటువంటి మరమ్మతులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ లో గల అన్నా క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత త్రాగునీటి సరఫరా వాడుక నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని ఏవైనా మరమ్మతులు ఉన్నచో ఎప్పటికప్పుడు మరమతులను పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో 33 వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా మండల కార్యదర్శి భార్య కి ఆర్థిక సహాయం అందజేత



**జగ్గయ్యపేట మే 31 (వార్తప్రభ)** మండలం గండ్రాయి గ్రామ వాస్తవ్యులు కొమ్ము కొండలు గ భార్య కొమ్ము బుజ్జి అనారోగ్యం చేత బాధపడుతున్న విషయం తెలుసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెంమనోహర్ కొమ్ము బుజ్జి కి వైద్య ఖర్చుల నిమిత్తం 10000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి శీలం మంగారావు, జగ్గయ్యపేట పట్టణ ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, జగ్గయ్యపేట ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గంగోలు వినోద్ కుమార్, గండ్రాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదుగుల శ్రీనివాసరావు, నాగార్జున,ఓర్సు అంకమరావు, మాస్ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యం

డాక్టర్ కే ఎన్ బి ఎస్ లత, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇన్చార్జి, విఎంసి
క్రీడలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి
కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు



విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) పిల్లల మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డాక్టర్ కె ఎన్ బి ఎస్ లత అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాల మేరకు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా వేసవి క్రీడా శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు ముగింపు కార్యక్రమంలో గురు నానక్ కాలనీ, స్విమ్మింగ్ పూల్ నందు ఈత పోటీలు నిర్వహించి, ప్రతిభావంతులకు మెడల్స్ అందించారు. డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ డాక్టర్ కె ఎన్ బి ఎస్ లత, స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇన్చార్జ్ డాక్టర్ %ఖచీదీ% లత మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణలో భాగంగా మే 1 నుండి మే 31 వరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోగల అన్ని విఎంసి వేసవి శిక్షణ కేంద్రాలలో స్కేటింగ్, షటిల్ బ్యాట్మెంటన్, స్విమ్మింగ్, వంటి క్రీడల్లో శిక్షణ ఇచ్చారని, అందులో భాగంగా ముగింపు కార్యక్రమంలో గురునానక్ కాలనీలో గల స్విమ్మింగ్ పూల్ నందు ఈతల పోటీలను, సీనియర్స్, జూనియర్స్ గా విభజించి రెండు విభాగాలుగా నిర్వహించి 12 మంది ప్రతిభావంతులకు పతకాలు అందించారని తెలిపారు. చిన్నారులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని వారి మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పర్యవేక్షణలో వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల కోసం నిర్వహించిన ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, మానవ జీవితంలో చదువు ఎంత ముఖ్యమో, అదే విధంగా శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం కోసం క్రీడలు కూడా అంతే అవసరమని, క్రీడలు చిన్నారుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, నిబంధనలు పాటించడం,



సమయం విలువ తెలుసుకోవడం వంటి విలువలను నేర్పుతాయని అన్నారు. ఈత పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారి విజేతలని, వారందరిలో ఉన్న ప్రతిభను ఈ శిక్షణ మరియు పోటీలు వెలికి తీసి, భవిష్యత్తులో ప్రతిష్టాత్మక క్రీడా రంగాల్లో వారు ఎదగడానికి బలమైన పునాదిని వేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, మెడల్స్ స్పాన్సర్ అరుణ, పూల్ ఇంచార్జి అప్పారావు, స్విమ్మింగ్ కోచ్లు కుసుమ, గౌతమ్, బహుధుర్, వేసవి శిక్షణ చిన్నారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి ముస్లిం శ్రేణులు షంషూర్, హాజీ గౌస్



కనిగిరి మే 31 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పామూరు టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్ బూత్ ఇంచార్జ్ సలాం ఖాజా మొహిద్దిన్, సచివాలయం ఉద్యోగస్తులు కళ్యాణి మేడం సారథ్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తున్నామని పేదల పట్ల టిడిపి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోట్లాది రూపాయలతో సామాజిక పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ ఇతర వ్యాధిగ్రస్తులకు 10,000, మంచానికే పరిమితమైన వారికి 15000 అత్యధిక మొత్తంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందించి ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సలాం ఖాజా మొహిద్దిన్ షేక్ రఫీ, షరీఫ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ముప్పిడి నాగేశ్వరరెడ్డి,



రెడ్డిగూడెం మే 31(వార్తాప్రభ)రెడ్డిగూడెం గ్రామంలో బీసీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న వీధి సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, రాత్రి వెలుగుల కొరత వంటి పలు స్థానిక సమస్యలపై ముప్పిడి నాగేశ్వరరెడ్డి నేరుగా ప్రజలను కలుసుకుని, వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి వీధిలోకి ప్రవేశించి, ప్రతి ఇంటి వద్ద ఆగి మహిళలు, వృద్ధులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు. "ఇది ఓటు కోసం కాదు… మీ సమస్యల పరిష్కారం కోసం" అంటూ ఆయన చెప్పిన మాటలు ప్రజల్లో విశ్వాసం నింపాయి. ఆయన కలిసిన ప్రతి వ్యక్తి సమస్యలను శ్రద్ధగా విని, వెంటనే స్పందిస్తూ చర్యలు తీసుకోవడానికి వాగ్దానం చేశారు. ప్రత్యేకించి, పాడుబడిన బావి, దెబ్బతిన్న కల్వర్టు, దుర్వినియోగంలో ఉన్న డ్రైనేజీ లైన్ల గురించి తెలిసిన వెంటనే, వాటి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయాలన్నింటిని శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ తో చర్చించి, వీలైనంత త్వరగా పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తానని నాగేశ్వరరెడ్డి తెలిపారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనను గ్రామ స్థాయి కి చేరవేయాలనే లక్ష్యంతో మండల తెదేపా నాయకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఆయనకు లభించిన ఆదరణ, వినయం, నిబద్ధతతో చేసిన సంభాషణలు – నాయకత్వం అంటే సేవే అన్న విషయాన్ని మళ్లీ గుర్తుకు తెచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు చాట్ల చందా, ఉయ్యూరు సుబ్బారెడ్డి, మల్లాది పోతురాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మే 31(వార్తాప్రభ)ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర మంత్రివర్యులు నగరంలోని వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మంత్రి ప్రజల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రతి శుక్రవారం శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు తీర్చాలని సూచించారన్నారు. ఇందులో భాగంగానే శనివారం ప్రజా దర్బార్ నిర్వహించామని ఇప్పటిదాకా 100 అర్జీలు వచ్చాయని వాటన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సంబంధిత అధికారులకు వాటిని పంపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామన్నారు. అర్జీలలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రధాన సమస్యలైన రెవెన్యూ, భూమి, ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, గుంతల రహదారులు వంటి ప్రధాన సమస్యలు ఉన్నాయన్నారు. వచ్చే జూన్ నెల 12 వ తేదీన కొత్తగా 95 వేల మందికి పింఛన్లు ఇవ్వబోతున్నామన్నారు. రేషన్ కార్డులు కూడా సరిచేసి కొత్తవి ఇవ్వడం జరుగుతుందన్నారు నిత్యావసర సరుకులు ఎండీయూ వాహనాల ద్వారా సరిగా పంపిణీ కాకపోవడంతో వాటిని నిలుపుదల చేసి వచ్చే జూన్ నెల 1 వ తేదీ నుండి పూర్వ పద్ధతిలోనే చౌక దుకాణాల ద్వారా ఆ సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలు వారికి వీలైన సమయంలో చౌక దుకాణాలకు వెళ్లి కావలసిన సరుకులు తెచ్చుకునే సౌలభ్యం ఉందన్నారు. పేదలకు కళ్ళు దెబ్బ తినకుండా ఉండాలనే ఉద్దేశంతో తొలిదశలో దీపం-1 పథకం కింద కోటి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. దీపం 2 పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామన్నారు. వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి వందనం పథకం కింద విద్యార్థుల చదువు కోసం 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక



సహాయం అందజేస్తున్నామన్నారు. అలాగే పట్టెడన్నం పెడుతున్న రైతన్నలను ఆదుకోవాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6000 రూపాయలకు మరో 14 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం జోడించి మొత్తం 20 వేల రూపాయలను అన్నదాత సుఖీభవ పథకం కింద 3 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద 78 వేల రూపాయల వరకు రాయితీ ఉంటుందని, ఎస్సీలు ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మరో 20000 రూపాయలు కలిపి మొత్తం 98 వేల రూపాయలు రాయితీ ఇస్తుందన్నారు. నియోజకవర్గానికి 10,000 కనెక్షన్లు ఇస్తున్నామని ఇంకా అవసరమైతే అదనంగా కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిగులు విద్యుత్ ఉత్పత్తి అయితే గ్రిడ్డుకు వెళ్తుందని తద్వారా వినియోగదారులకు అదనపు ఆదాయం కూడా వస్తుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు కింద పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని నియోజకవర్గంలో 1.90 కోట్ల రూపాయలు పరిహారం మంజూరు అయిందన్నారురాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలందరూ సహకారం అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరపల్లి అనిత, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే దుర్గ ప్రసాద్ , స్థానిక ప్రముఖ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్, ఎల్ వెంకటస్వామి బచ్చుల అనిల్ కుమార్ తదితర అనధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారి భక్తుల చౌకర్యాల కల్పనపై పోలీసు అధికారులతో ఆలయ కార్యనిర్వహణాధికారి సమావేశం

ప్రధానంగా ఏ భక్తులు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనానికి రావాలి
అన్ని అంశాలపై దృష్టి సారించాలని నిర్ణయం



విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంకి విజయవాడకు వస్తున్న భక్తుల సంఖ్య పెరగ్గా…. వాహనాల రద్దీ పెరుగుదల, పార్కింగ్ సమస్య పరిష్కారం, టోల్ గేట్ నుండి రథమ్ సెంటర్ వరకు ఆక్రమణలు విషయంలో తగు చర్యలు తీసుకొను విషయం లో ప్రభుత్వశాఖల సమన్వయం కోసం శనివారం ఉదయం 12గంటలకు దేవస్థాన మహామండపం 4 వ అంతస్తు లోని కార్యనిర్వహణాధికారి ఛాంబర్ లో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శీనా నాయక్ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు. టోల్ గేట్ వద్ద ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్య, దుర్గా ఘాట్ ముందు, విజయేశ్వరస్వామి ఆలయం నుండి రథమ్ సెంటర్ వరకు ఆక్రమణలు వలన కలుగుతున్న ఇబ్బందులు వివరించారు. ప్రభుత్వ శాఖలు సమన్వయముతో వ్యవహరించి రానున్న ఆషాడ మాసం సారె సమర్పణకు, శాఖంబరి ఉత్సవాలు, శ్రావణ మాసం భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం ఏర్పాట్లు చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వెస్ట్ ఏసీపీ దుర్గా రావు, వన్ టౌన్ సిఐ గురు ప్రకాష్, ట్రాఫిక్ సి. ఐ, ఉమామహేశ్వరరావు, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, విఎంసి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చైతన్యంతోనే సమాజ ప్రగతి





విజయవాడ పశ్చిమ: మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) మహిళలు వృత్తి నైపుణ్యాలలో పట్టు సాధించి, ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడు మాత్రమే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ ఉష అన్నారు. కే బి ఎన్ కళాశాల అనుబంధ యుజిసి ఉమెన్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉష మాట్లాడుతూ మహిళ విజ్ఞానవంతురాలు అయితే ఆ కుటుంబం అంతా అభివృద్ధి చెందుతుంది అన్నారు. మహిళా శక్తి ప్రగతికి దిక్సూచి అన్నారు. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల మహిళలకు అనేక రకాల చేతివృత్తులతోపాటు భాషా నైపుణ్యాలు, కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ టి. శ్రీనివాసు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల కోసం 45కి పైగా కోర్సులను ఉచితంగా అందించామని చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తమ కళాశాలలో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది రెండు వేల మంది శిక్షణ పొందారని చెప్పారు. హిందూ హై స్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు కావడంతో పాటు అనేక రకాల ఆధునిక నైపుణ్యాలలో కూడా తప్పనిసరిగా నైపుణ్యం సాధించాలన్నారు. శిక్షణ పొందిన మహిళలు చిన్నారులకు సర్టిఫికెట్లను అతిథులు అందించారు. పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్ అందుకున్న కళాశాల అధ్యాపకుడు డాక్టర్ వి. టి. రామ్ పవన్ ను అతిథులు ఘనంగా సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పి ఎల్ రమేష్, ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ శ్రీదేవి పాల్గొన్నారు.

## నగర ప్రజలకు సకాలంలో ఎన్టీఆర్ భరోసా- పెన్షన్ల పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ
కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం





విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మి షా తో కలిసి విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం సత్యనారాయణపురం పురుషోత్తమ వీధి, పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. జూన్ 1, 2025 ఆదివారం అయినందున, ప్రజలకు ఎన్టీఆర్ భరోసా అందటంలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదు అన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగా అనగా మే 31, నే లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు అధికారులు. సత్యనారాయణపురం పురుషోత్తం వీధి లో గల పెన్షన్ లబ్ధిదారుల, ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,231 పెన్షన్ లకు 18,518, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,542 గాను 23,195, సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,233 గాను 18,378 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు.

## రాష్ట్ర డి.జి.పి.గా పూర్తి బాధ్యతలను స్వీకరించిన శ్రీ హరీష్ కుమార్ గుప్తాని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజా శేఖర బాబు



విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి) హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్. శనివారం వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా పూర్తి బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర డి.జి.పి. కార్యాలయంలో ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. పోలీస్ కమీషనర్ తోపాటు డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్., తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్, కె.ఎం. మహేశ్వర రాజు ఐ.పి.ఎస్.లు డి.జి.పి.గా పూర్తి బాధ్యతలను స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

## అవిశ్రాంత ఉద్యోగీ….. ఇకనైనా విశ్రాంతి తీసుకోవయ్యా..బాబూ…



విఎంసీ శానిటరీ సూపర్ వైజర్ ఓబేశ్వరరావు కి ఘన సత్కారం

విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)విజయవాడ నగరపాలక సంస్థలో 39 సంవత్సరాలు పాటుగా విధులు నిర్వహిస్తూ అవిశ్రాంత శ్రామికుడిలా విధులు నిర్వహించిన ఓబేశ్వరరావుని విఎంసీ సిబ్బంది శనివారం సాయంత్రం సర్కిల్ వన్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. విజయవాడ నగరపాలక సంస్థలో 39 సంవత్సరాల పాటు తన సేవలను అందించి (మే 31 న )శనివారం పదవి విరమణ చేశారు. సర్కిల్ వన్ ఎస్ .ఎస్ ఆర్ . ఓబీ శ్వరరావు పదవీ విరమణ రోజున సర్కిల్ వన్ పరిధిలోగల సర్కిల్ వన్ సిల్క్ వర్కర్స్ అందరూ కలిసి స్థానిక సానిటరీ డివిజన్ లో ఆయన్ని అభినందించారు. ఓబేశ్వరరావు ని ఎందరో ఆదర్శంగా తీసుకోవాలని సిబ్బంది పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు ఏ. రంగనాయకులు, నగర ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్ , సానిటరీ ఇన్స్పెక్టర్ బి. రామ్ కోటి , శానిటరీ మేస్త్రి జక్కి రమేష్, కార్మికులు అందరూ కూడా పాల్గొని సన్మాన గ్రహీత కు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కాగా ఇన్నాళ్లు తన విధి నిర్వహణలో సహకారాన్ని అందించిన సిబ్బందికి సన్మాన గ్రహీత ఓబేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## సంగం కనిగిరి రిజర్వాయర్లో మహిళ మృతదేహం



సంగం మే 31 (వార్తాప్రభ) సంగం మండలం రాంపు వద్ద కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. కాలువలో మహిళ మృతదేహం తేలియాడుతుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంగం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఇన్చార్జి ఎస్ఐ సైదులు సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి మృతదేహాన్ని బయటకు తీశారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సంగం మండలం పెరమన గ్రామానికి చెందిన లావణ్య గా పోలీస్ లు గుర్తించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి - మంత్రి కొల్లు రవీంద్ర

● మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం ● కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు.

**మచిలీపట్నం మే 31(వార్తాప్రభ)** ప్రతి రోజు యోగా చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రజలను కోరారు.యోగాంధ్ర %-%2025 కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మంగినపూడి బీచ్ తీరం వద్ద వెయ్యి మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తదితరులు పాల్గొని యోగా ప్రియులను ఉత్సాహపరిచారు. పచ్చని తివాచీపై యోగ అనే ఆంగ్ల అక్షరాలతో ఏర్పాటు చేసిన అక్షరాకృతులలో కూర్చొబెట్టి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక నుండి అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష, అదేవిధంగా మరో యోగా శిక్షకులు పోతన శాస్త్రి సూచనలు చేస్తూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం మొత్తాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాగి జావా, తాగునీరు, స్నాక్స్ అందించారు.కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడుతూ యోగా విశిష్టతను ప్రజలందరికీ తెలియజేసేందుకు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదేవిధంగా కృష్ణాజిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వజ్రాయుధమని, దీనిని మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చన్నారు. యోగా సాధనతో భావోద్వేగాలు సైతం మన ఆధీనంలో ఉంటాయని, తద్వారా మన ప్రశాంతత వల్ల ఇరుగుపొరుగువారు కూడా సంతోషంగా ఉంటారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. దీని పర్యవసానంగా, యోగా ప్రాముఖ్యతను గుర్తించి యోగాను సాధన చేసేవారు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతూ వస్తున్నారన్నారు. భారతదేశ పౌరులుగా యోగాను ప్రతిరోజూ సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారన్నారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు.యోగాను ఒక నెల రోజులు పాటు క్రమం తప్పకుండా సాధన చేస్తే, తర్వాత నుంచి అది నిరంతర ప్రక్రియగా మారుతుందని, ఆ లక్ష్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తోందన్నారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా ఇంటి వద్దనే ప్రతిరోజు యోగా సాధన చేయడం ద్వారా మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు.గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానని తన వ్యక్తిగత అనుభవాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. యోగా ద్వారా హెల్త్ కోసం చేసే ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని ఆయన చెబుతూ ప్రజలందరూ యోగాను బరువుగా భావించకుండా 21 రోజులపాటు క్రమం తప్పకుండా సాధనం చేయడం ద్వారా జీవనశైలిలో భాగమైపోతుందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో శిక్షణ పొందిన యోగా శిక్షకులను ఏర్పాటు చేశామని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష చూపిన యోగ సాధన సూచనలకు సంబంధించిన వీడియోను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొస్తామని, ఆ వీడియోను చూస్తూ సాధన చేయవచ్చన్నారు. అవయవాలు ఉన్నంత వరకు ఆసనాలు వేద్దాం.. ప్రాణం ఉన్నంత వరకు ప్రాణాయామం చేద్దాం.. అని అందరి చేత



నినాదం చేయించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన బందరు ఆర్డిఓ, నగర మున్సిపల్ కమిషనర్, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఆయుష్ తదితర శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ యోగ పట్ల మక్కువ పెంచుకోవాలని, దీని అవగాహన కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని ఆయన కోరారు.కార్యక్రమంలో చివరిగా అంతర్జాతీయ యోగా శిక్షకులు శిరీష వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. ఇరువురు యోగా శిక్షకులను మంత్రి, జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, ఏఎస్పీలు సత్యనారాయణ, వివి నాయుడు, బందరు డిఎస్పి చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ చెరువులు తవ్వితే మా గ్రామం మునిగిపోతుంది

మరియ రుద్రవరం గ్రామస్తులు.



**కలిదిండి మే 31 (వార్తా ప్రభ)** కలిదిండి మండలం,సానరుద్రవరం శివారు మరియరుద్రవరం గ్రామస్తులు మా గ్రామాన్ని రక్షించండి అంటూ, ఆవేదన వ్యక్తం చేసారు.గ్రామంలో రీ %××% సర్వే %××% నెంబర్ 403/1 నుండి 407/1 వరకు గల భూమి సుమారుగా. 25.00 ఎకరాలు లొ ఆక్వా జోన్ లొ. 15.21 ఎకరాల భూమి ఆక్వా లొకిరాగా మిగిలిన భూమి సుమారు 10. ఎకరాలు ఆక్వా లోకి రాలేదు ఆక్వా జోన్ లో ఉన్న లొ భూమి ని అడ్డుపెట్టుకొని ఆక్వా జోన్ లొ లేని భూమినికుడా కలిపి తవ్వకానికి ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. లేనియడల రాష్ట్రావ్యాప్తంగా వున్న దళిత నాయకులకు మా సమస్యను తెలియజేసి నిరాహార దీక్ష చెప్పడతమని అన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, సుమారుగా 150 కుటుంబాలు నివాసముంటున్నారు. సదరు భూమిగల రైతులు వైస్సార్సీపీ కి చెందినవాళ్లు గత ప్రభుత్వం నుండి తవ్వకానికి ప్రయత్నం చేస్తున్నారు.సదరు భూమి చెరువులుగా మారితే గ్రామం మొతం మునిగిపోయి ప్రాణానష్టం జరుగుతుంది. బ్రతుకు జీవన్నాదారం పోతుంది. దళితులమని చిన్న చూపు చూస్తున్నారు.సదరు భూమి తవ్వకం జరిగితే చిన్నపిల్లలనుండి పెద్దవారు దాక అందరం ప్రాణత్యాగం చెయ్యడానికి సిద్ధంగా వున్నాము అన్నారు.చెరువుల తవ్వితే మంచినీటి బావులను కోల్పోయి నీటి కాలుష్యానికి గురై గ్రామస్తులు వ్యాధులు బారిన పడతామని చేపలు రొయ్యలు చెరువుల్లో వాడే రసాయనాలు వల్ల మంచినీటి బావులను కోల్పోతామని అన్నారు. ఇప్పటికైనా తవ్వే ప్రయత్నలు మానుకోవాలి అన్నారు. దయచేసి ప్రభుత్వ అధికారులకు అర్జీ రూపంలో ఇవ్వడం జరిగింది. ప్రభుత్వఅధికారులు. చెరువులు తవ్వకుండా ఆదేశించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సర్వేయర్ భాస్కరరావు కి ఆత్మీయ వీడ్కోలు



**కంకిపాడు మే 31 (వార్తా ప్రభ, ప్రతినిధి)**గత 31 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో మండల సర్వేయర్ గా విశిష్ట సేవలు అందించిన పొట్లూరి భాస్కరరావు పదవి విరమణ కార్యక్రమాన్ని శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ వి. భావనారాయణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ ఏడి జోషిల, ఎంపీపీ నెర్సు రాజలక్ష్మి, మాజీ ఎంపీపీ దేవినేని రాజా, టిడిపి నాయకులు సతీష్, బాల్యమిత్రులు పాల్గొని భాస్కర్ రావుని సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎనలేని సేవలు చేశారని, సమయం,సందర్భం లేకపోయినా పని ఉందంటే ముందుకు వచ్చేవారని కొనియాడారు. అంకిత భావంతో పనిచేసే అధికారులు ఎప్పుడు స్థిరస్థాయిగా గుర్తుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్, ఆర్.ఐ వివిధ గ్రామాల రైతులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయం సర్వే సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉండగా కూటమి ప్రభుత్వం

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట మే 31 (వార్తప్రభ )**ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో 14వ వార్డు విలియంపేటలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సామాజిక పెన్షన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. పేదల అవసరాలు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4 వేలు పింఛన్ మన రాష్ట్రంలోని ఇస్తున్నామన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఉండి మంచానికే పరిమితమైన వారికి రూ 15,000 పింఛను మంజూరు చేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేస్తుంది అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మారేపల్లి భాష, మల్లెల సాయి మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉచితంగా సుగంధి, చెరుకు రసం పంపిణీ

వాతావరణం మారినా... మారని దృక్పథం



**విజయవాడ పశ్చిమ, మే 31, (వార్తా ప్రభ ప్రతినిధి):** వేసవి దృష్ట్యా ప్రజలకు చల్లటి సుగంధి వాటర్, చెరుకు రసం, మజ్జిగను అందచేయడం బాధ్యత గా పెట్టుకున్న కృష్ణా డిస్ట్రిక్ట్ ఫార్మా డీలర్స్ అసోసియేషన్ నాయకులు వాతావరణం మారినా తమ దృక్పథం మారని సేవలు చేస్తామని అమ్మతల్లి రవీరేంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఇలా సేవలు చేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని కృష్ణ డిస్ట్రిక్ట్ ఫార్మ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. రవీంద్రనాథ్ రెడ్డి చెప్పారు. శనివారం వన్ టౌన్ లో ప్రజలకు ఉచిత మజ్జిగ, చెరకు రసం, సుగంధి వాటర్ లను అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 9 రోజులుగా కీలకమైన ప్రాంతాల్లో తమ అసోసియేషన్ పరంగా ప్రజలకు చల్లటి మజ్జిగ, సుగంధి వాటర్ పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ డివి. నారాయణ, ట్రెజరర్ పి. నిఖిల్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 11న పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమం



**అనుమసముద్రంపేట (వార్తాప్రభ)** 2024-25 సంవత్సరం లో పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులకు పైన సాధించిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేస్తున్నట్లు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బుధవరపు బాలాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్ జానపాటి రామసుబ్బయ్య జొన్నాదుల వేణు గోపాలయ్యలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గం లోని సంఘం తలుపురుపాడు ఏఎస్పేట ఆత్మకూరు రామస్వామి పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ జూన్ 11వ తేదీన నెల్లూరులోని డి జి పి కళ్యాణ మండపంలో పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లోని పద్మశాలి కుల బాంధవుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వానించారు.పదవ తరగతి పరీక్షల్లో500 పైన మార్కుల వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు నెల్లూరులోని సిరి థియేటర్ ఎదురుగా ఉన్న లక్ష్మీ శ్రీనివాస డిజిటల్ ప్లాజా నందు మార్కు లిస్టు కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని తెలిపారు ఆత్మకూరు నియోజకవర్గం సంగం మండలం పద్మశాలి ప్రతినిదులు బొడిచర్ల రవి మాగం గిరి ఏఎస్ పేట లో పద్మశాలి ప్రతినిధులు సోమల సంజీవయ్య నారాయణ రమేష్ తలుపురుపాడు గ్రామ ప్రతినిధి పాల పెంచలయ్యఆత్మకూరు పట్టణం లో గల పద్మశాలి ప్రతినిధి కోనం తిరుపతయ్య ను రామస్వామి పల్లిలో పద్మశాలి సంఘ ప్రతినిధి వద్ది వెంకటేశ్వర్లు ను కలిసి కరపత్రాలు ఇచ్చి కార్యక్రమానికి ఆహ్వానం పలికారు పద్మశాలి ప్రతిభ పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు బుధవరపు బాలాజీ, సోమ గోపాల్ జానపాటి రామసుబ్బయ్య వేణుగోపాలయ్య కోరారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహోత్సవం.



**ఆగిరిపల్లి, మే 31,(వార్త ప్రభ ):** ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండల పరిధిలో ఈదులగూడెం గ్రామ పంచాయతీ లో శనివారం అంగరంగ వైభవంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహోత్సవము మరియు ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించబడినది. గ్రామంలో స్వామివారు గ్రామోత్సవం లో మేళ తాళాలతో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ వీరాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల అధిక సంఖ్యలోపాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాద స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు పరివేక్షణలో భక్తుల ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో రాష్ట్ర రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి జయలక్ష్మి



**విజయవాడ పశ్చిమ మే 31 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైశనివారం ఉదయం శ్రీ కనక దుర్గమ్మ వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి. జయలక్ష్మి కుటుంబంతో సహా దర్శించుకున్నారు.ఇంద్రకీలాద్రికి విచ్చేసిన వీరిని ఆలయకార్య నిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం,చిత్రపటం ప్రసాదములను అందించారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి



**ఆగిరిపల్లి, మే31(వార్త ప్రభ)** ఆగిరిపల్లిలో సచివాలయ సిబ్బంది చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆకస్మిక పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పలువురికి పెన్షన్లు మంత్రి పార్థసారధి అందజేశారు.ఏలూరు జిల్లాలో 2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00 కోట్లు విడుదల..


**జూన్ నెల పెన్షన్ ఒక రోజు ముందుగానే పంపిణీ**.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం టిడిపి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో పింఛన్లు పంపిణీ చేసిన..ఉడతా హజరతయ్య



**చేజర్ల మే 31 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మరియు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు సూచన మేరకు చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమంలో ఆ గ్రామ టిడిపి నాయకులు ఉడతా హజరతయ్య పాల్గొని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం లబ్ధిదారులకు గొప్ప వరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ అవ్వ తాతల ముఖాలలో ఆనందం వెల్లి విరుస్తుందని ఈ ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని తెలిపారు.

## ఘనంగా రవాణా శాఖ సీనియర్ అసిస్టెంట్ పదవి విరమణ కార్యక్రమం



**జగ్గయ్యపేట మే 31 (వార్తప్రభ)** పట్టణం ప్రాంతీయ రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మహమ్మద్ తద్రే ఆలం పదవీ విరమణ అయ్యారు. జగ్గయ్యపేట ప్రాంతీయ రవహ శాఖ యూనిట్ ఆఫీస్ అధికారి యం.వి.యన్ రాజు,కె జయచంద్ర మరియు సిబ్బంది ఘనంగా నిర్వహించారు.గత 35 సంవత్సరాల పాటు రోడ్డు రవాణా శాఖలో వివిధ పదవులను అలంకరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడం జరిగింది పదవీ కాలంలో ఆ శాఖలోని అధికారుల నుండి ప్రసంశలను, మన్ననలను అందుకోవడం జరిగింది. ఈ పదవీ విరమణ కార్యక్రమానికి జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మోహన్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్ని పదవీ విరమణ చేసిన మహమ్మద్ తద్రే ఆలం డిపార్ట్మెంట్ కి చేసిన కృషి గురించి కొనియాడారు. అనంతరం ఆయనకు శాలువాను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్.టి.ఓ పద్మావతి, నందిగామ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ పూర్ణిమ, స్థానిక డ్రైవింగ్ స్కూల్, పలువురు మోటరు వాహన సంస్థల నిర్వాహకులు ఆయనకు ఘనంగా సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు.

## హనుమాన్ దేవాలయం లో కొప్పువెలమ చైర్మన్ ప్రత్యేక పూజలు



**హనుమాన్ జంక్షన్, మే 1(వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి గణేష్ కుమార్ దంపతులు శనివారం హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి స్థానిక కొప్పు వెలమ నాయకులు స్వాగతం పలికారు. వీరిలో తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు వేగిరెడ్డి పాపారావు, కానుమోలు మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు , ఏ.శ్రీనివాస్,వేగిరెడ్డి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 50 శాతం రాయితీలో పచ్చిరొట్ట విత్తనాలు

రైతు సేవా కేంద్రాల్లో రిజిస్టేషన్ చేసుకోండి...ఎంఏఓ శశిధర్

**చేజర్ల మే 31 (వార్తాప్రభ)** పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చేజర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి శశిధర్ తెలిపారు. ఇందులో 50% రాయితీలో పచ్చిరొట్ట విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు.జీలగలు ఒక కేజీ 123 రూపాయలు పూర్తి ఖరీదు కాగా రైతుకి 61రూ 50 పైసలు సబ్సిడీ కింద ఇస్తామని అలాగే జనములు కేజీ 109 రూపాయలు ఖరీదు ఉండగా రైతుకి సబ్సిడీలో 54 రూపాయల 50 పైసలకే ఇస్తామని పిల్లిపెసర 180 రూపాయలు ఉండగా సబ్సిడీలో రైతుకు 90 రూపాయలకే అందిస్తున్నామని తెలిపారు. ఈ పచ్చి రొట్ట విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు కట్టిన వెంటనే రైతు సేవా కేంద్రానికి విత్తనాలు తెప్పిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు అందరూ వినియోగించుకో వాలని ఎంఏఓ శశిధర్ తెలిపారు.

## కుటుంబ సాధికారిక సారధి- బాధ్యత



**తిరువూరు,మే 31 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ బాబు ఆలోచనల తో తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా బలంగా ఉండాలంటే ప్రతి నాయ కుడు, కుటుంబ సాధికారిక సారథిగా ఉండాలని 60 ఓట్ల పరిధిలో ప్రతి విషయాన్ని గమనిస్తూ సంక్షేమాలను వారికి అందుతున్నాయా లేదా పరిశీలించాలని రూపు కల్పన చేసినటువంటి విధానంలో భాగం గా తిరువూరు మున్సిపాలిటీ పరిధి లో 8 వ వార్డులో స్టేట్ ఆర్గానిక్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ కుటుంబ సాధికారిక సారధిగా ఉండి ఉన్నారు. ఈరోజు వారి పరిధిలోని 60 ఓట్ల సభ్యులను కలిసి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా మరియు సామాజిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తూ వారికి గల సమస్యలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.

## కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు





**గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :** గుడివాడ మం।। చౌటపల్లి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం గ్రంథాలయ నిర్వహకుడు జీ రత్నచంద్ర విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ తీసుకున్నారు. అలాగే శాఖ గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంపు లో భాగంగా విద్యార్థులతో ఆటల పోటీలు నిర్వహించడమైనది. పాటలు పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవాభావం స్పూర్తిదాయకం- ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**కోడూరు, మే 31 (వార్తాప్రభ) :** సేవాభావం స్పూర్తిదాయకం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం కోడూరులో జనసేన పార్టీ కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు ఆధ్వర్యంలో జేకే ఇన్ఫ్రా ఉచిత త్రాగునీటి పంపిణీ వాటర్ ట్యాంకరును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. తొలిరోజు ఉల్లిపాలెం, హంసలదీవి ఎస్టీ కాలనీలకు తాగునీరు అందచేశారు. అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపిడిఓ శ్రీను



**పెనుగంచిప్రోలు, మే 31 (వార్తాప్రభ) :** జూన్ 1వ తారీకు ఆదివారం కావడంతో రాష్ట్రం ప్రభుత్వం ఆదేశాల మీద ఒకరోజు ముందుగా శనివారం పెన్షన్ పంపిణీ చేస్తున్నారు, సచివాలయం, అంగన్వాడి సిబ్బంది తెల్లవారుజామునుంచే పెన్షన్ పంపిణీ చేస్తున్నారు, ఈరోజు జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన పెనుగంచిప్రోలు ఎంపిడిఓ జి. శ్రీను, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఝాన్సీ, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానం కు రూ.10,116 ల విరాళం



**పెనుగంచిప్రోలు,మే 31 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్న ధానం కు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం దోసపాడు గ్రామ వాస్తవ్యులు దొంగరి మంగయ్య కవితా దంపతులు నిత్య అన్నదాన పథకమునకు 10,116/ రూపాయలు విరాళముగా ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు ఆలయ ఏఈవో తిరుమలేశ్వర్రావు కు అందజేశారు,దాతలకు ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థప్రసాదములు అందజేశారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణి చేయుచున్న ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణి కార్యక్రమాన్ని గుడివాడ 36వ వార్డు నాగవరప్పాడు నందు గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము మరియు మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరావు గార్ల పిలుపు మేరకు మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మెరుగుమాల బ్రహ్మయ్య, దాసరి సురేష్ మరియు అడ్మిన్ సెక్రటరీ ప్రసన్నవల్లి తో కలిసి పింఛను పంపిణి చేశారు.

**-గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :**

# 2న గుడివాడలో 5వేల మందితో యోగా.. : కలెక్టర్ బాలాజీ



**గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :** జూన్ 2న గుడివాడలో 5వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించనున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి గుడివాడలో యోగా కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 2వ తేదీన గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడివాడ ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ఇరువురు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమానికి ప్రజా సమీకరణ బాధ్యతలను డ్వామా, డిఆర్డిఏ, మెప్మా, రవాణా అధికారులకు అప్పజెప్పుతూ ఆ రోజున యోగ కార్యక్రమంలో పాల్గొనేవారు సౌకర్యవంతమైన దుస్తులలో పాల్గొనే విధంగా వారికే అవగాహన కల్పించాలని సూచించారు. వేదిక, పిఏ సిస్టం, పచ్చ రంగు తివాచి, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, మంచినీరు, స్నాక్స్, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లు చేసి వచ్చిన ప్రజలకు ఎలాంటి సౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, గుడివాడ ఆర్డిఓ జీ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ రావు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, పర్యాటక శాఖ జిల్లా అధికారి రామ లక్ష్మణరావు, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, డిసిఓ చంద్రశేఖర్, ఆర్టీవో శ్రీనివాసరావు, ఆయుష్ శాఖ అధికారులు, పలువురు ఎంపీడీవోలు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్భాటాలతో విద్యార్థులకు నష్టం

- ఎస్ఎఫ్ఐ కృష్ణజిల్లా కమిటీ
- ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టొద్దు
- రివాల్యువేషన్ ఫీజులను తిరిగి విద్యార్థులకు చెల్లించాలి.



**గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :** పదవ తరగతి పరీక్షల మూల్యాంకనంలో ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, ఉపాధ్యాయులను భాద్యుల్ని చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి ఎస్.సమరం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంస్కరణల పేరుతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7రోజుల్లో 10వ తరగతి పరిక్ష ఫలితాలు ఇచ్చారని విద్యాశాఖ మంత్రి ఆర్భాటం చేస్తున్నారన్నారు. ఇంటర్ తరగతులను హడావిడిగా ప్రారంభించి కార్పోరేట్లకు కొమ్ముకాయడమే కోసమే ఈ చర్యలు తీసుకోవడమని ఎద్దేవా చేసారు. 15 రోజులు మూల్యాంకనం చేసి ఫలితాలు ఇవ్వాల్సింది పోయి హడావిడిగా ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొచ్చి వారం రోజుల్లోనే ఫలితాలు ఇవ్వడం గొప్పలకు పోవడం కాదా ! భాదిత విద్యార్థులకు ప్రభుత్వం ఏవిధమైన న్యాయం చేస్తుంతో స్పష్టం చేయాలన్నారు. పరీక్షలు రాసిన 6,14,459 మందిలో 1,15,874 మంది ఫైయిల్ అయితే 66,363 రీవాల్యూయేషన్ కి అప్లే చేశారన్నారు. సోషల్‌లో మోక్షిత అనే విద్యార్థినికి 21 మార్కులు సోషల్ వేశారు. రివాల్యూయేషన్‌లో 84 వచ్చాయి. బాపట్లలో ఒక విద్యార్థినికి 23 మార్కులు సోషల్‌లో వేశారు. రీవాల్యూయేషన్‌లో 96 మార్కులు వచ్చాయి. ఏలూరులో ఒక విద్యార్థినికి హిందీలో 14పేజీలు ఆన్సర్ రాస్తే 8పేపర్స్ మాత్రమే దిద్దారు. ప్రభుత్వం చేసిన లోపాలతో విద్యార్థులు తీవ్రంగ నష్టపోయారు. దానికి పరిష్కారం అలోచించాల్సిన ప్రభుత్వం ఉపాధ్యాయులను బాధితులను చేసి వారిపై చర్యలు తీసుకోవడం హేయమైనచర్య అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ చర్యలు నిలుపదలచేసి బాధిత విద్యార్థులకు న్యాయం చేసే విధంగా అలోచన చేయాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల వద్ద నుండి వసూలు చేసిన రివాల్యువేషన్ ఫీజులను వెంటనే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సమరం హెచ్చరించారు.

# ఘనంగా శ్రీ సాయి బృందావన క్షేత్రం 15వ వార్షికోత్సవం..

**- పూజా కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్**



**విజయవాడ, మే 31 (వార్తాప్రభ) :** నేతాజీ నగర్ కాలనీలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రం 15వ వార్షికోత్సవ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గుల్మోర్ పార్క్ నేతాజీ నగర్ లో సాయిబాబా మందిరం నిర్మాణం చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పూజ, హెూమం, అర్చనలు, భజన కార్యక్రమాలు మరియు భక్తులందరూ పాల్గొని అర్చనలు చేయిస్తూ సంతోషంగా కాలనీవాసులు దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ డాక్టర్స్ కాలనీ చుట్టుపక్కల కాలనీ వాళ్లు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి తృప్తిగా భోజనం చేయడం జరిగింది ముఖ్యంగా నిర్వాహకులు సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషం. ఇంత గొప్పగా ఘనంగా గత 15 సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదని భక్తులందరూ నిర్వాహకులను కొనియాడారు. పూజ తర్వాత భోజనాలకు ఆహ్వానించారు. భక్తులందరూ శ్రద్ధగా భక్తితో హృదయపూర్వకంగా పాల్గొనడం సంతోషంగా ఉందని పూజారి పేర్కొనడం ఆనందదాయకం కాలనీవాసులతోపాటు శేరిలింగంపల్లి వాసులు మరియు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జె.ఎ.సి. చైర్మన్ పాల్గొని పూజలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా సాయిబాబా గుడిని ప్రతిరోజు లేదా ప్రతి గురువారం మీకు వీలున్నట్లు సందర్శించుకుని సాయిబాబాని తమ తమ సమస్యలు విన్నవించుకోవాల్సిందిగా మరియు ప్రశాంతత అనేది దేవాలయము గుడిలోనే ఉంది సమస్యలు కూడా తీరిపోతాయి కష్టసుఖాలు జీవితంలో భాగమే. భక్తు లందరూ వార్షికోత్సవం పూజ వేడుక కు విచ్చేసి సహకరించి, పాల్గొని సఫలం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల శేర్లింగంపల్లి వాసులు కూడా రావడం ఆనందాన్నిచ్చిందని రామచందర్ యాదవ్ పేర్కొన్నారు పూజారి కి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ గొప్పగా పూజా కార్యక్రమాలు హెూమం కార్యక్రమాలు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా చేసినందుకు పూజారి తో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ప్రతి సంవత్సరం ఇలాగే ఉత్సాహంగా వార్షికోత్సవం జరుపుకుందామని అందరికీ అభివందనాలు తెలియజేసుకుంటూ భగవంతుని ప్రార్థించారు పూజా కార్యక్రమంలో మేస్త్రి వెంకటేశ్వర్లు కుటుంబం, నరసింహ మేస్త్రి కుటుంబం, సాయి భక్త బృందం ఆగమయ్య గౌడ్ యాకయ్య గౌడ్ కుటుంబ సభ్యులు, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజు కుటుంబ సభ్యులు, నాగేష్ నాయక్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నారాయణ, సాయి భక్తురాలు లలిత, మరియు సాయి సేవా భక్తురాలు పెద్ద ఎత్తున పాల్గొని మందిరంలో సా యి బాబా ను దర్శించుకున్నారు.

## సేవాకార్యక్రమాల్లో రికార్డ్ స్థాయిలో హనుమాన్ జంక్షన్ మానవత



**హనుమాన్ జంక్షన్,మే 31 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రంలో మొదటిసారిగా 2025-2026 సంవత్సరానికి నూతన కార్యవర్గం శనివారం ఉదయం ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా బాణాల నరసింహారావు, కార్యదర్శిగా పాబోలు గణేష్ బాబు, కోశాధికారిగా ఘంటా ఇందిరాదేవి, ఉపాధ్యక్షులుగా రేవిణిశెట్టి సూర్యనారాయణ, సహాయ కార్యదర్శిగా మరీదు వెంకటస్వామి తదితరుల చేత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కేంద్ర నియంత్రణ కమిటీ, కృష్ణా జిల్లా చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.గూడపాటి జయరామ చంద్రరావు అధ్యక్షత వహించిన ఈసభలో ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, విశిష్ట అతిథిగా ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు,విశ్రాంత ప్రిన్సిపాల్ దండమూడి జయలక్ష్మి,ఉమ్మడిపశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు దేవినేని భాస్కరరావు, ఉమ్మడి గోదావరి జిల్లా సెక్రెటరీ పి డి రత్నాకరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుబోయిన కోటేశ్వరరావు మాట్లాడుతూ మానవత విలువలు మానవ సంబంధాలతో పాటు ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయం అని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లోవిద్యానిధి అద్వితీయం అని ఈ సంవత్సరం నుండి కృష్ణా జిల్లాలో విద్యానిధిని ప్రారంభిస్తున్నామని అన్నారు. గత సంవత్సరం 113 సేవా కార్యక్రమాలు చేసి ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, దాతలు దానశీలురు పాల్గొన్నారు. మానవత నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## గన్నవరం లో ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జన్మదిన వేడుకలు



**గన్నవరం, మే 31 (వార్తాప్రభ) :** సినిమా రంగంలోనే సూపర్ స్టార్ కృష్ణ కు ప్రత్యేక గుర్తింపు దక్కిందని కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు ఎంవి గిరి,ఏవి రావు లు అన్నారు.గన్నవరం లోని బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సినీ హీరో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య పాల్గొని కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ అభిమానుల క్రీడాకారులను, అభిమానుల చిత్ర రంగంలో ఉన్నవారిని గుర్తు పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ప్రముఖ న్యాయవాది తిరివీధి వెంకయ్య మాట్లాడుతూ ప్రజలకు ఒక సందేశాన్ని అందించే కృష్ణ ద్వారా వచ్చాయని అన్నారు..అనంతరం చర్మ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, ప్రముఖ డాక్యుమెంటరీ రైటర్ కెవిఆర్ కిషోర్,కుంట ముక్కల రాజేష్, ఇందుపల్లి శోభనాద్రి, మాజీ పోలీస్ అధికారి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6 నుండి 11వ తేది వరకు వార్షిక బ్రహ్మోత్సవములు..

- పందిరిరాట కార్యక్రమమును నిర్వహించిన ఈ.ఓ వేణుగోపాలరావు..



**గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :** స్థానిక పాటి మీద జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు వార్షిక బ్రహ్మోత్సవ మహెూత్సవములు ఈనెల 6వ తేది నుండి 11వ తేది వరకు అత్యంత వైభవంగా నిర్వహించు సందర్భంగా శనివారం ఉదయం 8:34 ని॥లకు పందిరిరాట కార్యక్రమంను ఆలయ కార్య నిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు ఆధ్వర్యంలో అర్చక స్వామి వేదాంతం అపాచార్యులు చే వేదమంత్రోచ్ఛరణతో పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి వేణుగోపాలరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క వార్షిక బ్రహ్మోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడునని ఈ కార్యక్రమమునకు గుడివాడ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మరియు భక్తులు విరివిగా పాల్గొని శ్రీ స్వామి వారి యొక్క కృపాకటాక్షములను పొందగలరని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం శివరామ్ ప్రసాద్ (చిట్టిబాబు), అమ్మ కన్స్ట్రక్షన్స్ అధినేత మాటూరు రంగనాథ్, వార్డ్ ప్రజలు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం సేవలు నిరూపమానం 2 టౌన్ సిఐ నాగ ప్రసాద్



**గుడివాడ,మే 31 (వార్తాప్రభ) :** శనివారం సాయంత్రం వెలమ సంక్షేమ సంఘం, గుడివాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న పెంక్షన్ తో పాటుగా దాత కీ॥ శే॥ సంబంగి కనక సుందర రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు డా॥ సంబంగి సుధాకర్ (లండన్) సహకారంతో నూతన వస్త్రములు (33 మందికి) రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగప్రసాద్ చేతుల మీదుగా మన వెలమ సంఘ భవనం నందు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ వెలమ సంక్షేమ సంఘం సేవలు నిరూపమానం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా॥ గోర్జి సత్యనారాయణ, గంట ఆనంద్, గులిపల్లి ప్రభాకరరావు మరియ సంఘీయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేడు పెన్షన్ పండుగ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్



**కోడూరు,మే 31 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్రంలో నేడు పెన్షన్ పండుగ మొదలైందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. శనివారం కోడూరు నరసింహపురం రోడ్డు నందు మార్కెట్లో స్పౌజ్ పింఛను పంపిణీ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పాల్గొన్నారు గత ప్రభుత్వం భర్త చనిపోయిన వారికి వితంతువు పెన్షన్ పంపిణి నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వితంతువులకు నూతన పెన్షన్లు మంజూరు చేసి రూ 4000/- అందిస్తుందని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యువ నాయకుడు సుధాకర్



**పెనుగంచిప్రోలు,మే 31 (వార్తాప్రభ) :** జూన్ 1వ తారీకు ఆదివారం కావడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకరోజు ముందుగా పెన్షన్లు పంపిణీ అనే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు యువ నాయకుడు లోకేష్ బాబు ఆదేశాల తో పెన్షన్ల విషయంలో వేగంగా పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో అనిగండ్లపాడు గ్రామానికి చెందిన అంగడాల వెంకట నరసమ్మ అనారోగ్య రీత్యా కీసర గ్రామంలో వాళ్ళ చిన్న కుమారుడి ఇంటి వద్ద ఉంటున్న విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు పొందూరు సుధాకర్ సచివాలయ సిబ్బంది అయినా స్రవంతితో సంప్రదించి ఆమెతో కలిసి కీసర గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న అంగడాల వెంకట నరసమ్మ కి శనివారం పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో అనిగండ్ల పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వల్లంకొండ నరసింహారావు మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ విస్సన్నపేట మండలం జిల్లా ఫస్ట్ - ఎంపీడీవో చిన్న రాట్నాలు





**విస్సన్నపేట,మే 31 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వికలాంగ, వృద్ధాప్య,వితంతు, ఒంటరి మహిళ, చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు తల సేమియా బాధితులు పక్షవాత పీడితులు కిడ్నీ వ్యాధిగ్రస్తులు తదితరులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో జిల్లాలో మొదటి స్థానం సాధించినట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు విలేకరులకు తెలియజేశారు. పింఛన్ పంపిణీ కి సహకరించిన వారందరికీ పేరుపేరున ఎంపీడీవో అభినందనలుతెలియజేశారు. పద్మశాలి వీధిలో టిడిపి మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ దునకా సత్యనారాయణ తదితర టిడిపి పెద్దలు పింఛన్లను పంపిణీ చేశారు.

